క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత

కేశంపేట: మండల పరిధిలోని కొండారెడ్డిపల్లిలో పెరపోళ్ల హనుమంతు మృతి చెందాడు. మృతుడిది నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియల నిమిత్తం మంగళవారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యువ నాయకుడు కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ రూ.5వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రయ్యగౌడ్, లింగం, లక్ష్మణ్, ఉదయ్‌గౌడ్, దశరథ్, సందీప్, తక్రుబ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

షాద్‌నగర్‌రూరల్: మున్సిపల్ మాజీ కో–ఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్ తండ్రి కృష్ణయ్య ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కాలుకు శస్త్రచికిత్స చేయించుకున్నాడు. చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మంగళవారం పట్టణంలోని క్రిష్టియన్ కాలనీలో గల ఒగ్గు కృష్ణయ్య ఇంటికి చేరుకొని ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వంకాయల నారాయణరెడ్డి, నటరాజ్, లక్ష్మణ్‌నాయక్, కానుగు అనంతయ్య, కొండి యాదయ్య తదితరులు ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

స్థానిక సంస్థల ఎన్నికల బీజేపీ జిల్లా ఇన్‌చార్జి శ్రీరాములు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాములు

కేశంపేట: రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఇన్‌చార్జి అందెల శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మండల కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నాయకులు ప్రజలతో కలిసి నిలదీయాలన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కిందని, ప్రజలు ఆ పార్టీని నమ్మే స్థితిలో లేరన్నారు. బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రభారి పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబాయ్య, మండల కన్వీనర్ కుమ్మరి మహేశ్, మండల ఎన్నికల ప్రభారి మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి, తట్టిపల్లి నర్సింహ, రొల్లు రఘురాం గౌడ్, మోటే శ్రీనివాసులు, సోప్పరి నర్సింహ, లింగయ్య, ఉదయ్‌గౌడ్, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఆలయ ముఖద్వార నిర్మాణ పనులు



ముఖద్వారం ఏర్పాటులో పాల్గొన్న గ్రామస్తులు

కేశంపేట: మండల పరిధిలోని కాకునూర్‌లో ఎల్లమ్మ, వీరనాగమ్మ దేవాలయ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నిర్మాణంలో భాగంగా మంగళవారం ఆలయ ముఖద్వారాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు బాలకిష్టయ్య, రామయ్య, జంగయ్య, నాగయ్య, లింగం, అంజయ్య, భీమయ్య, మహాలింగం, కృష్ణయ్య, చెన్నయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కనువిందు చేస్తున్న పిట్ట గూళ్లు



చెట్టుకు పిట్టలు అల్లుకున్న గూళ్లు

షాబాద్: మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో పాడుబడిన బావి ఉంది. ఈ బావి పక్కనే ఉన్న చెట్టుకు పిట్టలు వివిధ రకాల ఆకుల నారలతో గూళ్లు నిర్మించుకోవడం చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఈ దృశ్యం మంగళవారం సాక్షి కెమెరాకు చిక్కింది.

ఇష్టారాజ్యంగా రోడ్ల తవ్వకాలు!

- పైపు లైన్లు, యూజీడీ కేబుళ్ల కోసం యథేచ్ఛగా తవ్వేస్తున్న వైనం
- గుంతలతో వాహనదారులకు తప్పని తిప్పలు
- చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం



మిషన్ భగీరథ పైపులైన్ కోసం తవ్వడంతో ధ్వంసమైన సీసీరోడ్డు

కొత్తూరు: అంతర్గత కేబుళ్ల కోసం ఒకరు, పైపులైన్ల ఏర్పాటు కోసం మరొకరు ఇలా మున్సిపాలిటీ, మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన, అంతర్గత రోడ్లను అనుమతులు లేకుండానే తవ్వుతున్నారు. దీంతో ఏళ్ల పాటు మన్నికగా ఉండాల్సిన రోడ్లు అనుమతులు లేని తవ్వకాల కారణంగా గుంతలమయంగా మారుతున్నాయి. ఈ కారణంగా వాహనదారులు సైతం ప్రమాదాల బారినపడుతున్నారు. తమ తమ అవసరాల కోసం ప్రజలు, రైతులు, వ్యాపారులు రోడ్లను తవ్వి పైపులు, కేబుళ్లు వేసుకుంటున్నారు. తవ్విన చోట తిరిగి రోడ్డుపై సిమెంట్, తారును వేయడం లేదు. దీంతో వాహనాల రాకపోకల కారణంగా తవ్విన చోట గుంతలు ఏర్పడి క్రమంగా రోడ్లు ధ్వంసమవుతున్నాయి.

మున్సిపాలిటీ, మండలంలో రోడ్లు ఇలా..

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం 12 వార్డులు ఉన్నాయి. అన్ని వార్డుల్లో సుమారుగా 50 కిలోమీటర్ల మేర సీసీరోడ్లు ఉన్నాయి. మండలంలో 12 గ్రామ పంచాయతీలు, 09 అనుబంధ గ్రామాలు, తండాలు ఉన్నాయి. మండలంలో పంచాయతీరాజ్ పరిధిలో 55.29 కిలోమీటర్ల మేర బీటీ, 20.7 సీసీరోడ్లు, మరో 15.62 కిలోమీటర్ల మేర మెటల్‌రోడ్లు ఉన్నాయి. ఆర్‌అండ్‌బీ పరిధిలో సుమారు 43 కిలోమీటర్ల మేర బీటీరోడ్లు ఉన్నాయి.

తవ్వకాలతో రోడ్లు ధ్వంసం

అసలే గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్లు, కాలనీల్లో అంతర్గత రోడ్లు లేకలేక మంజూరవుతున్నాయి. ఉన్న రోడ్లను ప్రజలు, వ్యాపారులు ఎలాంటి అనుమతులు పొందకుండానే పైపులైన్ల కోసం, కేబుళ్ల ఏర్పాటు కోసం తవ్వుతున్నారు. గతంలో మిషన్ భగీరథ పైపులైన్ల కోసం అన్ని కాలనీల్లో రోడ్లను తవ్వి కనీస మరమ్మతులు చేపట్టలేదు. దానికి తోడు కొన్ని గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనుల్లో భాగంగా ట్రాక్టర్లకు ఇనుప చక్రాలు బిగించి రోడ్లపైకి వస్తుండడంతో రోడ్లు ధ్వసంమవుతున్నాయి. రోడ్లపై తవ్వకాలు చేస్తే గుంతలమయంగా మారుతాయి.. అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు కనీస అవగాహన కల్పించడం లేదు. దీంతో ఎవరు పడితే వారు కొత్తగా వేసిన రోడ్లను సైతం తవ్వుతున్నారు.

“అనుమతులు తీసుకోవాలి



మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు, వ్యాపారులు తమ అవసరాల కోసం అనుమతులు లేకుండా సీసీ, బీటీరోడ్లను తవ్వకూడదు. పైపులైన్లు, కేబుళ్ల ఏర్పాటుకు తప్పనిసరిగా సంబంధిత శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలి. లేకుండా రోడ్లపై తవ్వకాలు జరిపితే చర్యలు తీసుకుంటాం.

– బాలాజీ, మున్సిపల్ కమిషనర్

రైతులకు సరిపడా యూరియా అందిస్తాం

ఏఓ నిషాంత్‌కుమార్



యూరియా పంపిణీని పరిశీలిస్తున్న ఏఓ నిషాంత్‌కుమార్

షాద్‌నగర్: రైతులకు సరిపడా యూరియా అందిస్తామని మండల వ్యవసాయ అధికారి నిషాంత్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా పంపిణీని ఆయన పరిశీలించారు. అదేవిధంగా ఆయా కేంద్రాల్లో యూరియా నిల్వల గురించి అడిగి తెలుసుకున్నారు. రశీదులు, నిల్వలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన ఎరువుల నిల్వలు సరిపడా ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులు మోతాదుకు మించి ఎరువులు వాడొద్దని సూచించారు. వ్యాపారులు ఎవరైనా యూరియా కొరత సృష్టించేందుకు ప్రయత్నిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈఓ తేజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు తప్పనిసరి



మొయినాబాద్: సురంగల్‌లో గొర్రెలకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారులు



షాబాద్: హైతాబాద్‌లో జీవాలకు టీకాలు వేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

మండల పశువైద్యాధికారి అహ్మద్

మొయినాబాద్: జీవాలకు సీజనల్‌గా వచ్చే వ్యాధుల నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి అహ్మద్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్, పెద్దమంగళారం, అజీజ్‌నగర్ గ్రామాల్లో మంగళవారం గొర్రెలు, మేకలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవాలకు నీలి నాలుక వ్యాధి సోకితే నోటి చుట్టూ పుండ్లు కావడం, నాలుక నీలం రంగులోకి మారడం, జలుబు, శ్వాసకోశ సమస్యలు వస్తాయన్నారు. వ్యాధి సోకితే జీవాలు తలకిందులుగా పడిపోవడం, లేవలేకపోవడం, గర్భస్రావం, మృత ప్రసవాలు జరుగుతాయన్నారు. ఈ వ్యాధిని నివారించేందుకు ముందు జాగ్రత్త చర్యగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా అయా గ్రామాల్లో 885 జీవాలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో జూనియర్ వైద్యాధికారి ప్రసన్నకుమార్, సిబ్బంది భీంరావు, గోరెమియా తదితరులు పాల్గొన్నారు.

నీలి నాలుక టీకాలు వేయించుకోవాలి

షాబాద్: గొర్రెలు, మేకలకు నీలినాలుక వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, రేగడిదోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హైతాబాద్‌లో మూగజీవాలకు నీలినాలుక వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించాలి

శంకర్‌పల్లి: పశువుల్లో వచ్చే వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, సరైన వైద్యం అందించాలని శంకర్‌పల్లి, మహారాజ్‌పేట్ పశు వైద్యాధికారులు మానసరెడ్డి, శ్రావణి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో మేకలు, గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఈ టీకాల కార్యక్రమం వచ్చే నెల 8వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీమా డబ్బులు అందజేత



బీమా డబ్బులు అందజేస్తున్న ఐకేపీ సిబ్బంది

కొందుర్గు: మండల కేంద్రంలోని మూడో గ్రామ సంఘానికి సంబంధించిన శ్రీలక్ష్మి మహిళా పొదుపు సంఘం సభ్యురాలు నలమోని లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా ఆమె పేరుతో తీసుకున్న లోన్‌కు బీమా ఉండటంతో ఐకేపీ సిబ్బంది సోమవారం ఆమె కుటుంబ సభ్యులకు రూ.52,146ల బీమా డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా సీసీ నర్సింహ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య కార్యదర్శి భారతమ్మ, అపర్ణ, మాధవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

మొయినాబాద్: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీరాంనగర్ మాజీ సర్పంచ్ సన్‌వెల్లి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని శ్రీరాంనగర్‌లో ఏఐజీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కాలేయ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఏఐజీ ఆస్పత్రి వైద్యులు గ్రామంలోని ప్రజలందరికీ ఉచితంగా బీపీ, షుగర్, కాలేయ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, నాయకులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో నాగులపంచమి సందడి



చేవెళ్ల: నాగదేవత విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు



షాద్‌నగర్: పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే, నాయకులు



షాద్‌నగర్‌రూరల్: నాగదేవత విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న మహిళలు

షాద్‌నగర్‌రూరల్: నాగుల పంచమిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీనగర్‌కాలనీ హనుమాన్ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో నాగదేవత విగ్రహాలకు పాలు పోసి, నైవేద్యం సమర్పించారు.

చేవెళ్లలో..

చేవెళ్ల: పట్టణంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి ఆలయం ఎదుట ఉన్న నాగదేవత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.

ఫరూఖ్‌నగర్‌లో..

షాద్‌నగర్: నాగుల పంచమి వేడుకలను మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో ఉన్న గరుడ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింలు, అంజయ్యయాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, శ్రీవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు రాజీలేని పోరాటం

పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి

శంకర్‌పల్లి: సీపీఎస్ రద్దుకు పీఆర్టీయూటీఎస్ రాజీలేని పోరాటం చేస్తోందని, దాంట్లో భాగంగా సెప్టెంబర్ 1న ఇందిరా పార్కు వద్ద చేపడుతున్న ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని జన్వాడ, శంకర్‌పల్లి, టంగటూర్ తదితర గ్రామాల పాఠశాలల్లో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించగా.. ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్, హెల్త్‌కార్డులు, ఉపాధ్యాయ నియామకాలు, పదోన్నతులు, డీఏ, పీఆర్సీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమం చేపడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు మాణిక్యం, ప్రధాన కార్యదర్శి బాలరాజు, నాయకులు రాములు, సంజీవరావు, రమా, మల్లేశం, హరికృష్ణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



జన్వాడ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఉపాధ్యాయులు

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి



నూతన కార్యవర్గ సభ్యులతో నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు సత్తాచాటాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నూతనంగా ఎన్నికైన పట్టణ పార్టీ కార్యవర్గ సభ్యులకు పట్టణంలోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతున్న తరుణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. పార్టీ నాయకులు అన్ని స్థానాల్లో విజయం సాధించాలని సూచించారు. ప్రతి నాయకుడు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్ పటేల్, నాయకులు ప్యాట అశోక్, ఇస్నాతి శ్రీనివాస్, మురళీ, శ్రీనివాస్ చారి, రామకృష్ణ, ప్రవీణ్, విజయ్, అనిల్, బాల్‌రాజ్, శ్యాంసుందర్, అనిత, తదితరులు పాల్గొన్నారు.

‘ఆదర్శ’ విద్యార్థులకు మాక్ డ్రిల్



విద్యార్థులకు అగ్ని ప్రమాద నివారణ చర్యలను చూపిస్తున్న సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది

శంకర్‌పల్లి: అగ్ని ప్రమాదం, విపత్తు నిర్వహణ తరలింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంగారెడ్డి జిల్లా బీడీయల్ భానూర్‌కి చెందిన సీఐఎస్‌ఎఫ్ ఫైర్ వింగ్ విభాగం మంగళవారం పట్టణంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఫైరింగ్, విపత్తుపై అవగాహన కల్పించి, ప్రత్యక్షంగా విద్యార్థులకు చూపించారు. అనంతరం డిప్యూటీ కమాండెంట్ శ్రీరాం తేజస్వీ, అసిస్టెంట్ కమాండెంట్ అర్షద్ అలీఖాన్ మాట్లాడుతూ.. ఎక్కడైనా విపత్తులు సంభవించినప్పుడు ముందుగా భయాందోళనకు గురికాకుండా, సమయస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. అదేవిధంగా ఈ విపత్తుకు తగ్గట్లు తప్పించుకునేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ.. సీఐఎస్‌ఎఫ్ వారు ఇలాంటి కార్యక్రమాన్ని తమ పాఠశాలలో నిర్వహించడం సంతోషంగా ఉందని, మున్ముందు మరిన్నీ చేపట్టాలని ఆకాంక్షించారు.

మహాసభలను విజయవంతం చేయాలి



మహాసభల కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి

చేవెళ్ల: ఆగస్టు 2వ తేదీన మొయినాబాద్‌లో నిర్వహించే సీపీఐ 17వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి కోరారు. మంగళవారం చేవెళ్లలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆయన పలువురు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభలకు రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు ముఖ్య అతిథిగా వస్తున్నారని, జిల్లా నలుమూలల నుంచి సుమారు 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లో పార్టీని పటిష్టం చేసేందుకు భవిష్యత్తు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు మంజుల, కృష్ణగౌడ్, లలిత, నర్సయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్: విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: పట్టణాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 3, 4 వార్డుల్లో రూ.40లక్షల వ్యయంతో చేపట్టిన వంద కేవీ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తోందని, అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, బస్వం, రాజేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, అప్పి, దంగు శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్, మాధవులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

కొత్తూరు: మున్సిపాలిటీ పాలకవర్గం, ప్రజల సహకారంతో పట్టణాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.40కోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పాలకవర్గం వార్డుల వారీగా ఉన్న సమస్యలు, ఇతర అంశాలతో పక్కా ప్రణాళికను తయారు చేయాలని సూచించారు. రాజకీయాలు, నాయకులు, అభివృద్ధికి అడ్డుకావొద్దని కోరారు. మండల కేంద్రానికి దూరంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పట్టణంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న కాశన్నకుంట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. అంతకుముందు సమావేశంలో పాలకవర్గ సభ్యులు వార్డుల వారీగా చేపట్టాల్సిన పనులు, నిధులు, తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో కమిషనర్ బాలాజీ, చైర్‌పర్సన్ లావణ్య, వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు, నాయకులు దేవేందర్‌యాదవ్, సుదర్శన్‌గౌడ్, దేవేందర్‌ముదిరాజ్, కృష్ణ, దయానంద్, ప్రభాకర్, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.